తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
01-06-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 281 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

## మహాపరాధి ట్రంప్!



అధికారంలోకొచ్చింది మొదలు అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను నేరస్తుడిగా నిరూపించాలని తపిస్తున్న డెమాక్రాటిక్ పార్టీ వాంఛ చివరి అంకంలో నెరవేరింది. నీలి చిత్రాల తార స్టార్మీ డేనియల్స్ నోరు మూయించడానికి భారీగా సొమ్ము ముట్టజెప్పి, ఆ మొత్తాన్ని ట్రంప్ తన కంపెనీ ఖాతాల్లో వేరేగా చూపారన్న ఆరోపణ రుజువు కావటంతో మన్‌హట్టన్ న్యాయస్థానం ఆయన్ను మహాపరాధిగా తేల్చింది. భిన్న రంగాలకు చెందిన అయిదుగురు మహిళలతో సహా 12 మందితో కూడిన జ్యూరీ... ఈ వ్యవహారంలో ...మిగతాది 2 లో



## ఖజానాకు లక్ష కిలోల పసిడి

- 1991 తర్వాత ఇంత భారీ స్థాయిలో తరలించడం ఇదే తొలిసారి

**జయభేరి, ముంబయి :**

బ్రిటన్ నుంచి దాదాపు 100 టన్నుల (లక్ష కిలోల) బంగారాన్ని భారత్లోని ఆర్బీఐ ఖజానాకు తరలించారు. ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం నిల్వల్లో సగానికి పైగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్‌ వద్ద ఉన్నాయి. దేశీయంగా ముంబయి మింట్ రోడ్డు సహా నాగ్పుర్లోని పాత కార్యాలయాల్లో ఆర్బీఐ బంగారాన్ని నిల్వ చేస్తుంది. కాగా.. 1991 తర్వాత ఇంత భారీ స్థాయిలో పసిడిని తరలించడం ఇదే తొలిసారి. పటిష్ట భద్రతతో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత్తులు పెరగడంతో గత కొన్నేళ్ళుగా ఆర్బీఐ పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. గతేడాది 27.5 టన్నుల పసిడిని ...మిగతాది 2 లో



## అమరుల స్థూపం ఎవరి వల్ల నిర్మించాల్సి వచ్చింది?

**జయభేరి, హైదరాబాద్, మే 31 :**

తెలంగాణలో వందలాది మంది అమరులయ్యింది ఎవరి వల్ల? అమరుల స్థూపం ఎవరి వల్ల నిర్మించాల్సి వచ్చింది.. గతంలో రేవంత్‌రెడ్డి చెప్పినట్లు తెలంగాణ బిడ్డల్ని చంపిన బలి దేవత ఎవరు...? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ప్రశ్నించారు. 'ఎక్స్' వేదికగా కాంగ్రేస్‌ను ఆయన శుక్రవారం విమర్శించారు. 1952లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది, 196971 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..? అని నిలదీశారు.

1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11/14 సీట్లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామికంగా తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణమైంది అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్సేనని కేటీఆర్ ఆరోపించారు.



## 57 స్థానాలకు నేడు తుది దశ పోలింగ్

### బరిలో మోడీ, కంగనా సహా ప్రముఖులు

**జయభేరి, న్యూఢిల్లీ:**

సార్వత్రిక ఎన్నికల్లో ఏడోది, చివరి విడత పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం (జూన్ 1న) 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందులో ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో 13 చొప్పున స్థానాలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, జార్ఖండ్ 3, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లోని ఒకచోట పోలింగ్ జరగనుంది. ఏడువిడత లోకసభ ఎన్నికల్లో ముఖ్యంగా ఐదు స్థానాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇందులో మొదటిది ప్రధాని నరేంద్ర మోడీ పోటీ చేస్తున్న ...మిగతాది 2 లో

# పాలన వదిలి.. మోడీ ధ్యానం



- మోడీ జీ.. దేశం సంగతేంటీ?
- అత్యవసర పరిస్థితుల్లో దేశ వ్యవహారాలు చూసేదెవరు?
- బాధ్యతలను చూడటానికి తాత్కాలికంగా ఓ మంత్రి పేరు సూచించని పీఎంఓ
- యూఎస్ పర్యటనకు ప్రధాని వెళ్లినపుడు రాజ్నాథ్సింగ్కు బాధ్యతలు
- ఇన్చార్జిని నియమించకపోవటం బాధ్యతారాహిత్యం
- ప్రధాని వ్యవహార శైలిపై విమర్శల వెల్లువ

2 లో



## కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రైవేట్ బడుల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌ల విక్రయంపై నిషేధం
- ఆదేశాలు జారీ చేసి విద్యా శాఖ
- సర్క్యులర్‌తో సమస్య తీరదు
- ప్రభుత్వ పుస్తకాల పబ్లిషర్ల విజ్ఞప్తి
- ఆదేశాలు జారీ చేసి విద్యా శాఖ

**జయభేరి, హైదరాబాద్, మే 31:**


ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్‌లు వంటి వాటి విక్రయాలపై నిషేధం విధిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం రూపొందించిన సిలబస్ పుస్తకాలను ఉపయోగించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే ప్రతీ విద్యార్థి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సిఈఆర్‌టి) సంస్థ రూపొందించిన సిలబ్‌సనే చదవాలి. ఈమేరకు ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వమే ఉచితంగా పుస్తకాలను సరఫరా చేస్తోంది. ప్రైవేట్ పాఠశాల్లోని విద్యార్థుల కోసం ప్రభుత్వమే పబ్లిషర్లను ఎంపిక చేసి పుస్తకాలను ...మిగతాది 2 లో

## మళ్లీ తెరపైకి నయిం కేసు



**జయభేరి, హైదరాబాద్, మే 31:**

నయీం కేసును రీఇన్వెస్టిగేషన్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. ఆయన డైరీలోని అంశాల ద్వారా నిజానిజాలను వెలికితీసే అవకాశం కనిపిస్తున్నది. ఎనిమిదేండ్ల క్రితం (2016లో) జరిగిన ఎన్‌కౌంటర్, దానికి కొనసాగింపుగా జరిగిన దర్యాప్తు వివరాలపై సర్కారు ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. ఈ కేసు రీ ఇన్విస్టిగేషన్ ద్వారా స్వాధీనమైన సొమ్ము ఎంత? అప్పటి అధికార పార్టీ నేతలకు ఏమైనా చేరిందా? నయింతో సంబంధాలున్న పోలీస్ ఆఫీసర్లు ఎవరు? పొలిటీషియన్లతో ఉన్న లింకులేంటి? ఇలాంటి అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశముంది. దీంతో కొద్దిమంది పోలీసు అధికారులు, బీఆర్ఎస్ నేతల్లో గుబులు పట్టుకున్నదిఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల ఈ అంశాన్ని ప్రస్తావించారు. సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అసెంబ్లీ వేదికగానే ప్రభుత్వానికి రిక్వెస్టు చేస్తానని చెప్పారు. దీంతో ఎనిమిదేండ్లుగా సైలెంట్‌గా ఉన్న ఈ కేసులో రానున్న రోజుల్లో ...మిగతాది 2 లో



## లిక్కర్ ఒనర్స్ పంచాయితీ

**జయభేరి, హైదరాబాద్, మే 31:**

తెలంగాణలో అత్యంత లాభదాయకమైన వ్యాపారం మద్యం వ్యాపారం. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎక్కువ ఆదాయం వచ్చే బిజినెస్ ఇదొక్కటే. మద్యం షాపులు, బార్ ఓనర్లే కాదు.. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారు కూడా భారీగా వెనకేస్తున్నారు. అందుకే బార్స్, వైన్స్ లైసెన్స్‌ల కోసం లక్షల రూపాయల వెచ్చించేందుకు కూడా వెనుకాడడం లేదు. ఇక మద్యం షాపులు, బార్ల ద్వారా ప్రభుత్వానికి నిత్యం కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. ఇలా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగే వ్యాపారాన్ని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోంది. భారీగా లాభాలు వచ్చే మద్యం షాపులు, బార్లలో నేతలు, కార్పొరేట్ సంస్థల యజమానులు భారీగా పెట్టుబడి పెడుతున్నారు. కొందరు డైరెక్టుగా పెట్టుబడి పెడితే.. కొందరు ఇండైరెక్టుగా వీటిలో వాటా కలిగి ఉంటారు. అందుకే రెండేళ్ల కోసారి నిర్వహించే మద్యం షాపుల టెండర్లకు పోటీ పెరుగుతూనే ఉంది. టెండర్ ఫీజుల లక్షల ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పాలన వదిలి.. మోడీ ధ్యానం

మోడీ ధ్యాన ముద్రలో వెళ్లడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జులై 6, 2022న జారీ చేసిన మంత్రి మండలి జాబితా ప్రకారం.. సీనియారిటీ పరంగా ప్రధాని తర్వాత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ముందు స్థానంలో ఉన్నారు. మోడీ ధ్యానం చేస్తున్నందున ఆయన తన విధులను నిర్వర్తించలేకపోతే, రాజ్నాథ్సింగ్ బాధ్యత వహించాలి. ఇప్పటి వరకూ మోడీ..ఉప ప్రధానిగా ఎవరినీ నియమించలేదు. తన మొదటి దఫా పాలనలో 2014 సెప్టెంబరులో యూఎస్లో పర్యటించినప్పుడు.. అప్పుడు హోం మంత్రిగా ఉన్న రాజ్నాథ్ సింగ్ను 'అత్యవసర ప్రభుత్వ వ్యవహారాలను' నిర్వహించటానికి మోడీ అధికారికంగా నియమించారు. ఈ మేరకు ఒక నోట్ కూడా విడుదలైంది. అయితే, మోడీ తన రెండు రోజుల (45 గంటల నిడివి) ధ్యానం కోసం బయలుదేరిన రోజు మే 30న ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) నుంచి ఎటువంటి పత్రికా ప్రకటనా వెలువడకపోవటం గమనార్హం. ప్రధాని బాధ్యతలు చూడటానికి ఇన్చార్జిగా ఎవరినీ నియమించకపోవటం పట్ల మాజీ ఉన్నతాధికారులు సైతం మోడీ తీరును తప్పుబడుతున్నారు.ఓ మాజీ పీఎంఓ అధికారి మాట్లాడుతూ.. ' ఆయన న్యూక్లియర్ కమాండ్కు ఏకైక అధిపతి కాబట్టి తాత్కాలిక ప్రధాని పేరును సూచించాలి. ఇన్చార్జిగా ఒకరిని నియమించకపోవటం చాలా బాధ్యతారాహిత్యం' అని అన్నారు. ఒక మాజీ క్యాబినెట్ సెక్రెటరీ మాట్లాడుతూ.. ' పాకిస్తాన్తో తీవ్రమైన సరిహద్దు పరిస్థితి వంటి చాలా అత్యవసర విషయాలపై ప్రధాని పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్ళలేరు. అలాంటి పరిస్థితుల్లో ఆయన తన ధ్యానం నుంచి మేల్కొనవలసి ఉంటుంది. అయితే సాధారణ విషయాలను ఆయన క్యాబినెట్, సీనియర్ మంత్రులు నిర్వహించగలరు' అని చెప్పారు. మరో విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి మాట్లాడుతూ.. 'ఈ విషయంలో స్పష్టమైన సమాధానాలు లేవు. కానీ మూడు విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. మొదటిది, ప్రభుత్వం బహుశా స్వయంగా నడుస్తున్నది. చుట్టూ మంత్రులు లేకుండా మెరుగైన పని చేస్తున్నది. అయితే, ప్రధాని నిర్ణయం అవసరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు, పీఎంఓ ఆయనకు అంతరాయం కలిగించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ఒక ప్రధాని ఇలా పూర్తిగా అజ్ఞాతంలో ఉండటం ఆశ్చర్యకరం. ఇది సాధారణంగా జరగదు' అని చెప్పారు. న్యూక్లియర్ ప్రోటోకాల్తో చాలా ప్రావీణ్యం ఉన్న ఒక సీనియర్ మాజీ అధికారి మాట్లాడుతూ.. 'పీఎం లేదా కమాండ్ చైన్లో ఎవరైనా అసమర్థమైనా లేదా చంపబడినా లేదా గైర్హాజరైనప్పుడు అణు పక్షానికి స్పష్టమైన అధికారం మరియు వారసత్వం ఉంటుంది. రక్షణ విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. మిగిలిన, పౌర పక్షం గురించి, రాజ్యాంగ స్థానం గురించి ఖచ్చితంగా తెలియదు' అని చెప్పారు. పీఎంఓ మాజీ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'సాంకేతికంగా, ఎవరూ బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఆయన ధ్యానంలో ఉన్నాడు కానీ అసమర్థుడు కాదు. ఏ రకమైన మెడికల్ కోమాలో కూడా లేదు. ఇది స్వీయంగా విధించుకున్న ఐసోలేషన్. కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో ఉల్లంఘించవచ్చు. మతపరమైన నిబంధనలను అధిగమిస్తూ ప్రధాని అప్రమత్తం చేయాలని ప్రోటోకాల్ డిమాండ్ చేస్తుంది' అని చెప్పారు.

2019లో లోక్సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ కేదార్నాథ్లోని రుద్ర ధ్యాన గుహలో 'ధ్యానం' చేశారు. ఆ సమయంలో ఆయన ధ్యానంలో ఉన్న ఫోటోలు ప్రధాన స్రవంతి మీడియాతో పాటు సోషల్ మీడియాలోనూ విపరీతంగా ప్రచారానికి దారి తీశాయి. అయితే 17వ సాధారణ ఎన్నికల చివరి రోజున ఆయన అందులో కేవలం 17 గంటలు మాత్రమే గడిపారు. ఇప్పుడు దాదాపు రెండ్రోజులు 45 గంటల పాటు కన్యాకుమారీలో ధ్యానంలో ఉంటున్నారు. అయితే ఎన్నికల కోడ్, సైలెంట్ పీరియడ్ అమలులో ఉన్నప్పటికీ మోడీ ధ్యానం కోసం వెళ్లటం, మీడియా ప్రచారం కల్పించటం పట్ల గతంలోనూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)కు ఫిర్యాదులు అందాయి. ఈ సారి కూడా కాంగ్రెస్ మోడీ ధ్యానం విషయంలో విపరీత ప్రచారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ, ఈసీఐ నుంచి ఎలాంటి స్పందనా లేకపోవటం గమనార్హం. కన్యాకుమారిలో ధ్యానం చేయాలనే ప్రధాని నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడున్న శిలకు.. స్వామి వివేకానంద జ్ఞానోదయం పొందిన శిలగా పేరున్నది. దీనికి వివేకానంద రాక్ అనేది పేరు. ఇది హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతం సంగమం వద్ద కన్యాకుమారి వావతురై బీచ్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న రాతి ద్వీపం. ఆయన అక్కడ మూడు పగళ్లు, మూడు రాత్రులు తపస్సు చేసి జ్ఞానోదయం పొందారని ఆయన శిష్యుల నమ్మకం. మోడీ చాలా కాలంగా స్వామి వివేకానందను రోల్ మోడల్గా ఆరాధిస్తుండటంతోనే ఆయన ఇక్కడ ధ్యాన నిర్ణయం తీసుకున్నట్టు ఆయన గురించి తెలిసినవారు చెప్తున్నారు. అయితే, ఆయన ధ్యాన నిర్ణయం ప్రచారార్భాటం తప్పిదే మరొకటి కాదని మరికొందరు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా, దక్షిణాదిలో బీజేపీకి బలం లేదనీ, తమిళనాడులో ఆయన పర్యటనలు ఎన్నికల ముందు నుంచి ఎక్కువగానే జరిగాయనీ, ఇక్కడ 'ఆధ్యాత్మికత' పేరుతో ప్రచారం కల్పించుకోవటమే మోడీ నిర్ణయంలో ఉన్న నిఘూడార్థమని అంటున్నారు. ధ్యాన స్థలంగా వివేకానంద శిలా స్మారకాన్ని ఎంపిక చేయటం కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. 2024లోనే తమిళనాడులో ఏడు సార్లు పర్యటించిన మోడీ.. గత మూడేండ్లలో తన దక్షిణాది పర్యటనల్లో మూడో వంతుకు పైగా ఇక్కడే జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఐదు దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో.. 131 లోక్సభ సీట్లు(543 లోక్సభ స్థానాలకు గానూ) ఉన్నాయి. ఒక్క తమిళనాడు నుంచే అధికంగా 39 స్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని మోడీ అంచనా వేశారు. మే 20న పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇదే వెల్లడించారు. ప్రధాని మోడీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద చేపట్టిన 45గంటల ధ్యానంపై రామకృష్ణ మిషన్ అనుబంధ విద్యా సంస్థలు, విద్యావేత్తల మధ్య భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చవకబారు ఎత్తుగడ అంటూ కొంతమంది మోడీని విమర్శిస్తుండగా, మరికొంతమంది ఇటువంటి దానికి సంకల్ప బలం అవసరమని వాదిస్తూ మోడీని సమర్థిస్తున్నారు. స్వామి వివేకానంద 1897లో స్థాపించిన రామకృష్ణ మిషన్ అనుబంధ సంస్థల విద్యావేత్తలు ఈ విషయమై చీలిపోయారు.

**- మోడీ ధ్యానంపై మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు**

'దేవుడిపై నమ్మకం ఉంటే ధ్యానం మీ ఇంట్లో చేయండి' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్సభ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ సుదీర్ఘ ధ్యానం చేసేందుకు కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్కు వెళ్లారు. ఈ నేపథ్యంలో మోడీ ధ్యానాన్ని ఉద్దేశించి మల్లికార్జున ఖర్గే ఈ విధంగా మాట్లాడారు. 'రాజకీయాలు, మతాలు ఎప్పుడూ కలిసి ఉండకూడదు. ఈ రెండింటినీ వేరుగా ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండవచ్చు. లేక మరొక మతానికి చెందిన వ్యక్తి మీకు వ్యతిరేకంగానూ ఉండవచ్చు. ఎన్నికలతో మతపరమైన భావాలను ముడిపెట్టడం సరికాదు. మోడీ కన్యాకుమారికి వెళ్లి నాటకం ప్రదర్శిస్తున్నాడు. ఈయన వేస్తున్న నాటకానికి ఇంతమంది పోలీసు అధికారులను నియమించి దేశంలో ఎంత డబ్బు వధా చేస్తున్నారు? అక్కడికి వెళ్లి మీరు చేస్తున్న 'షో' దేశానికి హాని కలిగించడమే. మీకు దేవుడిపై నమ్మకం ఉంటే మీ ఇంట్లోనే ధ్యానం చేయండి' అని ఆయన అన్నారు.

## నేడు తుది దశ పోలింగ్

వారణాసి ఉండటం గమనార్హం. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరఫున అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వారణాసి నుంచి రెండుసార్లు విజయం సాధించిన మోడీ.. ఇప్పుడు మూడోసారి జయకేతనం ఎగురవేసి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. మరోవైపు, ఉత్తర్ప్రదేశ్ గోరఖ్పూర్లో సినీనటుల మధ్య పోటీ నెలకొంది. బీజేపీ తరఫున భోజ్పురీ నటుడు రవికిషన్, నటి కాజల్ నిషాద్ సమాజ్వాదీ పార్టీ నుంచి బరిలో నిలిచారు. అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం హిమాచల్ప్రదేశ్లోని మండి. ఇక్కడ్నుంచి బాలీవుడ్ నటి కంగనా రనౌత్ బీజేపీ తరపున బరిలో ఉన్నారు. ఇక్కడ రాజు, రాణి మధ్య పోటీ నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ బీజేపీ తరఫున తొలిసారి ఎన్నికల బరిలో నిలిచారు. మండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా పేరుంది. ఇక్కడి నుంచి ఆ పార్టీ తరఫున రాజకుటుంబానికి చెందిన విక్రమాదిత్యసింగ్ పోటీలో ఉన్నారు. ఆయన మాజీ సీఎం వీరభద్రసింగ్, హిమాచల్ ప్రదేశ్ పీసీసీ చీఫ్ ప్రతిభాదేవి సింగ్ దంపతుల కుమారుడు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్లోని హమీర్పుర్లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్తో కాంగ్రెస్ అభ్యర్థి సత్పాల్ సింగ్ రాయ్జాదా తలపడుతున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఏడోవిడత ఎన్నికల బరిలో వివిధపార్టీల తరఫున 904మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పంజాబ్లో అత్యధికంగా 328మంది, ఆ తర్వాత వరుసగా యూపీలో 144 మంది, బిహార్ 134, ఒడిశా 66, జార్ఖండ్ 52, హిమాచల్ ప్రదేశ్ 37, చండీగఢ్లో 19మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. నేటితో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగియనుంది. దీంతో శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత నుంచి ఎగ్జిట్ పోల్స్ వెలువడే అవకాశం ఉంది. జూన్ 4న అసలైన ఫలితాలు వెలువడతాయి.

# ఎవరిది పై చేయి!

- విమర్శలు.. ప్రతివిమర్శలు- ఎన్నికల సంగ్రామంలో పార్టీల ప్రచారాల తీరు
- ఓటర్లను ఆకట్టుకోవటానికి అనేక పాట్లు
- ఇందులో రామమందిరం నుంచి అంబానీ-అదానీ వరకు
- నేడు ఏడో దశ.. 57 సీట్లకు పోలింగ్
- ఇక అందరి కండ్లూ జూన్ 4 మీదే!




భారత్లో లోక్సభ ఎన్నికల సంగ్రామానికి కౌంట్డౌన్ షురూ అయ్యింది. శనివారం జరగనున్న ఓటింగ్కు కేవలం 57 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల పైనే అందరి చూపు ఉన్నది. అయితే, ఇప్పటి వరకు ఆరు దశల్లో జరిగిన ఎన్నికల్లో గెలవటం కోసం పార్టీలు అనేక వ్యూహాలతో ముందుకెళ్లాయి. ఇందులో పార్టీల విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, దూషణలు... ఉన్నాయి. మోడీ 172 ప్రచార సభలు నిర్వహిస్తే రాహుల్ గాంధీ 107 సభలు, ర్యాలీలకు హాజరయ్యారు. ఈ రెండు పార్టీల వారీగా ప్రచార తీరును పరిశీలిస్తే...ముఖ్యంగా, కుటుంబ పాలన, హిందూముస్లిం విభజన, రామ మందిరం, అంబానీ అదానీ వంటి వ్యాపార దిగ్గజాల ప్రభావం నుంచి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నాయకులు తమ ప్రయత్నంలో తీవ్ర ప్రచారం చేశారు. న్యూఢిల్లీ :భారత్లో లోక్సభ ఎన్నికల సంగ్రామానికి కౌంట్డౌన్ షురూ అయ్యింది. శనివారం జరగనున్న ఓటింగ్కు కేవలం 57 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల పైనే అందరి చూపు ఉన్నది. అయితే, ఇప్పటి వరకు ఆరు దశల్లో జరిగిన ఎన్నికల్లో గెలవటం కోసం పార్టీలు అనేక వ్యూహాలతో ముందుకెళ్లాయి. ఇందులో పార్టీల విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, దూషణలు... ఉన్నాయి. మోడీ 172 ప్రచార సభలు నిర్వహిస్తే రాహుల్ గాంధీ 107 సభలు, ర్యాలీలకు హాజరయ్యారు. ఈ రెండు పార్టీల వారీగా ప్రచార తీరును పరిశీలిస్తే...ముఖ్యంగా, కుటుంబ పాలన, హిందూ ముస్లిం విభజన, రామమందిరం, అంబానీఅదానీ వంటి వ్యాపార దిగ్గజాల ప్రభావం నుంచి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నాయకులు తమ ప్రయత్నంలో తీవ్ర ప్రచారం చేశారు.మూడోసారి గెలుస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ.. గత పదేండ్లు కేవలం ట్రైలర్ మాత్రమేనని, ఇంకా మరింత రావాల్సి ఉన్నదని ప్రధాని మోడీ ఒక కార్యక్రమంలో తెలిపారు. గత రెండు పర్యాయాలు తాము సాధించిన విజయాలను మోడీ ప్రచారం చేసుకున్నారు. తన ప్రసంగాల్లో రామమందిర ప్రతిష్ట, ఆర్టికల్ 370 రద్దు, ఉజ్వల పథకాన్ని ప్రవేశపెట్టడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. లోక్సభ ఎన్నికల ప్రచారం ప్రారంభంలో, బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లు రావటమే లక్ష్యంగా మోడీ 'చార్ సౌ పార్' నినాదాన్ని ప్రతీసారి వినిపించారు. అయితే, కాంగ్రెస్ దానిని తీవ్రంగా వ్యతిరేకించింది. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని భావిస్తున్నదని ఆరోపించింది. ఇక కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న వారసత్వ పన్ను అంశాన్ని మోడీ ఆయుధంగా వాడుకున్నారు. రాజస్థాన్లోని బన్స్వారాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ముస్లింలను ఉద్దేశించి..'చొరబాటుదారులు' అనే పదాన్ని ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపించింది. అలాగే, హిందూ మహిళల నగలను కాంగ్రెస్ తీసుకెళ్తుందని తన ప్రచారంలో మోడీ వినిపించారు. అయితే, ముస్లిలంను ఎక్కువ మంది పిల్లలు కనేవారిగా, చొరబాటుదారులుగా వర్ణించారన్న మోడీ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. అయితే, మోడీ తన వ్యాఖ్యలపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. తాను హిందూ ముస్లిం రాజకీయాలు చేయననీ, అలా చేస్తే ప్రజాజీవితానికి అనర్హుడనవుతానని తన వివాదాస్పద వ్యాఖ్యల నష్టాన్ని తగ్గించుకునే ప్రయత్నాన్ని మోడీ చేశాడు.

ఇక ఎలక్టోరల్ బాండ్లపై ప్రతిపక్షాలు బీజేపీని తీవ్రంగా విమర్శించాయి. మరోపక్క, రాహుల్ గాంధీని కాంగ్రెస్ షెహజాదా (యువరాజు)గా అభివర్ణించిన మోడీ.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి అంబానీ, అదానీలపై విమర్శలు చేయడం మానేశారని ఆరోపించారు. ఈ ఇద్దరు పారిశ్రామికవేత్తల నుంచి పార్టీకి ఎంత ముట్టిందో ప్రకటించాలని రాహుల్ గాంధీని మోడీ కోరారు. పశ్చిమ బెంగాల్లో రోహింగ్యాలు స్థిరపడటం, రాష్ట్రంలోని జనాభాను మార్చటానికి ప్రయత్నించటం చేశారని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని మోడీ విమర్శించాడు. లోక్సభ ఎన్నికల ఐదో దశకు ముందు పశ్చిమ బెంగాల్లో మోడీ మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ సీఎం.. ముస్లిం ఛాందసవాదుల ఒత్తిడితో ఓట్లు పొందటానికి మా సాధువులు, సంస్థల పరువు తీస్తున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు' అని అన్నారు. భారత్ సేవాశ్రమ్ సంఘ, రామకృష్ణ మిషన్, ఇస్కాన్పై బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.

**ఆరు దశల పోలింగ్ సరళి ఇలా..**

ఎన్నికల సంఘం (ఈసీ) డేటా ప్రకారం.. ఇప్పటివరకు జరిగిన లోక్సభ ఎన్నికల్లో మొత్తం 65.63 శాతం ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో జరిగిన తొలి దశ పోలింగ్లో దాదాపు 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో విడతలో 88 స్థానాలకు ఓటు వేయగా, 66.71 శాతం ఓటింగ్ నమోదైంది. మూడో దశ (93 స్థానాలు)లో 65.58 శాతం పోలింగ్, మే 13న జరిగిన నాలుగో దశ (96 సీట్లు)లో 67.25 శాతం ఓటింగ్ రికార్డైంది. మే 20న జరిగిన ఐదో దశలో 62.15 శాతం, మే 25న 58 నియోజకవర్గాల్లో జరిగిన ఆరో విడత పోలింగ్లో 61.01 శాతం ఓటింగ్ నమోదైంది.

**కాంగ్రెస్, బీజేపీలకు ఈసీ నోటీసులు**

ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. మతపరమైన ప్రసంగాలు చేయవద్దని బీజేపీ స్టార్ క్యాంపెయినర్లను ఈసీ ఆదేశించింది. అలాగే, రాజ్యాంగాన్ని రద్దు చేయవచ్చని చెప్పటం మానుకోవాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను కోరింది.

## ఖజానాకు లక్ష కిలోల పసిడి

కొనుగోలు చేయగా.. ఈ ఏడాది దీన్ని మరింత పెంచుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో విదేశాల్లో ఆర్బీఐ బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్కు తీసుకురావాలని నిర్ణయించిందని సమాచారం. అనేక దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. భారత్ కూడా అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగింపు నాటికి భారత్ వద్ద 822.1 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్కు ఆర్బీఐ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. తాజా తరలింపునతో ఆర్బీఐకి కొంత నిర్వహణ వ్యయాలు తగ్గనున్నాయి.

## మళ్లీ తెరపైకి నయిం కేసు

కదలిక తప్పదనే సంకేతం వెలువడినట్లయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలకు నయీంతో లోపాయికారి సంబంధాలు ఉండేవని, వందల ఎకరాల భూములు వీరి అజమాయిషీలో ఉన్నాయని, బినామీల పేర్లతో వీరి స్వాధీనంలోకి వచ్చాయన్నది బహిరంగ రహస్యం. నయీం ఎన్కౌంటర్ తర్వాత దర్యాప్తు కోసం అప్పటి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినా.. కొన్ని కారణాలు, ఒత్తిడి మేరకు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టిగేషన్ జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరి ఒత్తిడి ఉన్నది? దానికి కారణాలేంటి? అప్పటి అధికార పార్టీకి ఉండే ప్రయోజనాలేంటి? ఏయే లీడర్లకు ఎలాంటి సంబధాలున్నాయి? ఇవన్నీ ఆసక్తికర అంశాలు. నయీం నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలను ఇప్పుడు పరిశీలిస్తే లోతైన ఆధారాలు దొరుకుతాయన్నది పోలీసుల అభిప్రాయం. అప్పట్లో దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు ఇప్పటివరకూ వివరాలను బహిర్గతం చేయలేదు. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 200 కేసులు నయీంకు వ్యతిరేకంగా నమోదయ్యాయి. సుమారు 125 మందిని పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. నయీంతో సంబంధాలున్నాయని, సెటిల్మెంట్ల పేరుతో భూములు ఆక్రమించారన్నది ప్రధాన ఆరోపణ. పోలీసులు సుమారు రూ. 100 కోట్ల మేర ఆస్తుల్ని సీజ్ చేసినట్లు అప్పట్లో చెప్పినా.. దానికి చాలా ఎక్కువ మొత్తంలోనే దొరికిందని, అది లెక్కల్లోకి రాకుండా పోయిందని, ఎవరి చేతుల్లోకి వెళ్లాయోననే అనుమానాలు దీర్ఘకాలంగా ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం ఈ కేసు విషయాన్ని ప్రస్తావించడానికి ఎవరూ సాహసం చేయలేకపోయారు.నయీంకు సంబంధించిన కేసుల్లో 18 చార్జిషీట్లు కోర్టుల్లో దాఖలయ్యాయి. దాదాపు 800 మందికిపైగా సాక్షులను పోలీసులు విచారించారు. ఇందులో వంద మందికి పైగా కస్టడీలోకి తీసుకుని ప్రశ్నలవర్షం కురిపించి వివరాలను పోలీసులు రాబట్టారు. నయీంతో ప్రత్యక్షంగా సంబంధాలున్న 18 మందిని అప్పట్లోనే అరెస్టు చేసి పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేశారు. నయీం ఎన్కౌంటర్ తర్వాత కొన్ని వారాల పాటు పోలీసు దర్యాప్తులో హడావిడి కనిపించినా.. ఆ తర్వాత చడీ చప్పుడు లేకుండా సైలెంట్ కావడం అనేక అనుమానాలకు తావిచ్చింది. ఈ కేసు గురించి ఓపెన్గా మాట్లాడుకోడానికి కూడా చాలా మందికి ధైర్యం చాలలేదు. అటు పోలీసులు కూడా ఈ విషయాన్ని డిస్కస్ చేయడానికి నిరాకరించారు. అప్పటి ప్రభుత్వం ఈ కేసు వివరాలు తెలిసిన కొద్దిమంది పోలీసుల్ని లూప్లైన్లోకి నెట్టేసిందినయీంకు పోలీసు ఆఫీసర్లతో పాటు అప్పటి ప్రభుత్వం నుంచి ఉన్న అండదండలతో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని భువనగిరి జిల్లాల్లో తనదైన సామ్రాజ్యాన్ని నెలకొల్పుకున్నారు. దందాలు చేయడం, సెటిల్మెంట్ల పేరుతో భూముల ఆక్రమణ, పేదలను బెదిరించడం... ఇలాంటి అనేక అరాచకాలకు పాల్పడ్డాడు. ఎన్కౌంటర్ తర్వాత పోలీసులు స్వాధీనం చేసుకున్న డైరీలోని అంశాలు బయటకు పొక్కలేదు. నయీం నుంచి స్వాధీనం చేసుకున్న వందల కోట్ల రూపాయల ఆస్తులు, భూముల పత్రాలు ఏమైపోయాయో మిస్టరీగానే ఉండిపోయింది. నయీంకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఎన్కౌంటర్ తర్వాత ఆయనతో సంబంధాలున్న అనేక మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేట్మెంట్లను రికార్డు చేశారు.ఇప్పుడు హఠాత్తుగా అచ్చంపేట ఎమ్మెల్యే నయీం కేసు రీఇన్వెస్టిగేషన్ డిమాండ్ను తెరపైకి తేవడంతో ప్రభుత్వం ఈ దిశగా రానున్న రోజుల్లో అడుగులు వేయనున్నదనే సంకేతం వెలువడినట్లయింది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నయీంతో సంబంధాలున్నాయని, ఈ వ్యవహారం బహిర్గతం కావాలంటే ఆ కేసును ప్రభుత్వం మరోసారి దర్యాప్తు చేయడం అవసరమని డాక్టర్ వంశీకృష్ణ ఇటీవల మీడియాతో వ్యాఖ్యానించారు. నయీం కేసును తిరిగి దర్యాప్తు చేయడం ద్వారా బీఆర్ఎస్ నేతలకు ఎలాంటి సంబంధాలున్నాయన్నది తేటతెల్లమవుతుందని, అందువల్లనే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతానని నొక్కిచెప్పారు. త్వరలోనే సీఎం రేవంత్రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తానని, పోలీసు దర్యాప్తుకు ఆదేశించి పూర్తి వివరాలను వెలికి తీయాలని కోరుతానని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.

## లిక్కర్ ఒనర్స్ పంచాయితీ

రూపాయలు ఉంది. తిరిగి చెల్లించరు.. అయినా టెండర్లు వేస్తూనే ఉన్నారు.ఇక ఇప్పుడు తెలంగాణలో బార్ ఓనర్లు, వైన్స్ ఓనర్ల మధ్య కొత్త పంచాయతీ మొదలైంది. బార్షాపుల ఓనర్లంతా ఒక్కటై వైన్ షాపుల యజమానులపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వైన్ షాపు పక్కన పర్మిట్ రూమ్స్కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నిబంధనల ప్రకారం ఇది 100 చ.మీ మించి ఉండకూడదు. కానీ మద్యం షాపుల యజమానులు వీటిని పట్టించుకోవడం లేదు. 2 వేల చ.మీ వరకు కూడా పర్మిట్ రూమ్స్ నిర్వహిస్తున్నారు. దీంతో బార్లకు వచ్చే కస్టమర్లు తగ్గిపోతున్నారు. ఇక వైన్ షాపులలో ఎలాంటి తినుబండారాలు తయారు చేయరాదు. కానీ వైన్స్కు అనుబంధంగా ఏర్పాటు చేసే పర్మిట్ రూంలు మినీ బార్లుగా కనిపిస్తున్నాయి. ఒక్క ఏసీ మినహా ఇక్కడ అన్ని వసతులు ఉంటున్నాయి. అన్నిరకాల ఆహార పదార్థాలు దొరకుతుంటాయి.ఇదిలా ఉంటే.. వైన్స్కు ప్రభుత్వం చాలాకాలంగా పర్మిట్ రూంలకు అనుమతి ఇస్తుంది. ఇందుకు అదనంగా రూ.2 లక్షల రుసుం వసూలు చేస్తుంది. అయితే, ఇన్నాళ్లూ పెద్దగా పట్టించుకోని బార్ల యజమానులు ఇప్పుడు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వం గతేడాది చివర్లో మద్యం షాపులకు టెండర్లు పిలిచింది. అనుమతులు ఇచ్చింది. ఈ ఏడాది నుంచి కొత్త షాపులు అమలులోకి వచ్చాయి. కొత్తగా షాపులు ఏర్పాటు చేసుకున్న యజమానులు పర్మిట్ రూం నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించారు. ఇష్టానుసారంగా వందల చదరపు మీటర్ల విస్తీర్ణంలో పర్మిట్ రూంలు ఏర్పాటు చేశారు. దీంతో బార్లకు నాలుగైదు నెలలుగా గిరాకీ తగ్గింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బార్ల యజమానులు ఒక్కటై ఫిర్యాదు చేశారు. మరి దీనిపై ఎక్సైజ్ శాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## కఠిన చర్యలు తీసుకోవాలి

ముద్రింపజేస్తోంది.ఇలా ప్రతి ఏటా సుమారు 2.5 లక్షల పాఠ్యపుస్తకాల సెట్లను పబిషర్ల ద్వారా ముద్రింప చేసి మార్కెట్లోకి విడుదల చేస్తోంది. అయితే ప్రతిసారీ ఇలా పెద్ద ఎత్తున పాఠ్యపుస్తకాలు మార్కెట్లోకి తీసుకెళుతున్నా అవి అమ్ముడు పోవడం లేదు. ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులకు కూడా తప్పకుండా ప్రభుత్వ రూపొందించిన సిలబస్ పుస్తకాల ద్వారానే బోధన సాగించాలంటూ గతంలో ప్రభుత్వం జీవో నంబరు 1 ఉత్తర్వులు కూడా ఇచ్చింది. అయినా సరే మెజారిటీ ప్రైవేట్ స్కూళ్లలో ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రాంతాలకు చెందిన పబ్లిషర్లు రూపొందించిన ఇతర పుస్తకాలను సరఫరా చేస్తున్నారు. ఆయా స్కూళ్ల యాజమాన్యాలతో సదరు పబ్లిషర్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుని ఈ పుస్తకాలను విద్యార్థులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం రూపొందించిన సిలబస్ పుస్తకాల ధర సుమారు రూ. 250 నుంచి రూ. 300ల వరకు ఉంటే స్కూళ్లు అందించే పుస్తకాల ధరలు ఏకంగా రూ. 1200 నుంచి రూ. 4 వేల వరకు ఉంటున్నాయి. దీని వల్ల విద్యార్థులపై ఆర్థిక భారం పడడమే కాకుండా, ప్రభుత్వం రూపొందించిన సిలబస్ కూడా ఇందులో ఉండదు. దీని వల్ల ప్రభుత్వం అనుమతించిన పబ్లిషర్లు నష్ట పోతున్నారు. అందుకే విద్యాశాఖ ప్రైవేటు బడుల్లో వాటి విక్రయాలను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే తాజా సర్క్యులర్తో సమస్య తీరదని ప్రభుత్వ పబ్లిషర్లు అంటున్నారు. అన్నిచోట్ల ప్రభుత్వం ఆమోదించిన సిలబస్ పుస్తకాలే వినియోగించేలా కఠిన తీసుకోవాలని వారు అభ్యర్థిస్తున్నారు.

## మహాపరాధి ట్రంప్!

ట్రంప్కు విధించబోయే శిక్ష ఏమిటన్నది ఇంకా ప్రకటించలేదు. వచ్చే నెల 11న వెల్లడించే ఆ శిక్ష తప్పనిసరిగా కారాగారవాసమే కానవసరం లేదని, అది జరిమానా మొదలుకొని ప్రొబేషన్లో ఉంచటం వరకూ ఏదైనా కావొచ్చన్నది న్యాయనిపుణులు చెబుతున్న మాట. ఇది క్రిమినల్ కేసే అయినా వ్యక్తిని హతమార్చటం వంటిది కాదు గనుక జైలు శిక్ష ఉండకపోవచ్చంటున్నారు. జైలుకు పోయినా పోకపోయినా దేశాధ్యక్ష పదవికి జరగబోయే ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా పోటీపడటానికి అదేమీ అవరోధం కాదు. తీర్పు వెలువరించే ముందు జ్యూరీకి నాయకత్వం వహించిన న్యాయమూర్తి జువాన్ మెర్కన్ తన సహచరులను లాంఛనంగా 'తీర్పుతో మీరు ఏకభవిస్తున్నట్టేనా...' అని అడగటం, వారు అంగీకారాన్ని తెలపటం పూర్తయ్యాక ట్రంప్ అక్కడినుంచి నిష్క్రమించారు. వెళ్లేముందు 'ఇది మోసపూరితమైన, సిగ్గుమాలిన తీర్పు. అసలు తీర్పును నవంబర్ 5న అమెరికా ప్రజలివ్వబోతున్నారు' అని ఆయన చేసిన వ్యాఖ్య గమనించదగ్గది. వచ్చే అయిదారు నెలల్లో ఆ దేశ రాజకీయ పోకడలెలా ఉండబోతున్నాయో ట్రంప్ వ్యాఖ్య చెబుతోంది. ట్రంప్ నేరం రుజువై అపరాధిగా తేలిన తొలి కేసు ఇదే. దేశాధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ 2016లో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే ట్రంప్ను అనేకానేక కుంభకోణాలు చుట్టుముట్టాయి. తమపై లైంగిక నేరానికి పాల్పడ్డాడని, అసభ్యకర చేష్టలతో వేధించాడని కొందరు మహిళలు ఏకరువు పెట్టగా, ఆయన ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడంటూ మరికొందరు ఆరోపించారు. ఇవిగాక 2021లో పదవి నుంచి దిగిపోయేనాటికి రెండు క్రిమినల్ కేసులు కూడా వచ్చిపడ్డాయి. తన గెలుపును డెమాక్రాటిక్ పార్టీ కొల్లగొట్టిందంటూ పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టడం, అధికార బదలాయింపు కోసం సెనెట్, ప్రతినిధుల సభ కొలువుదీరిన వేళ కాపిటల్ హిల్ భవనంపైకి జనాన్ని మారణాయుధాలతో ఉసిగొల్పటం తదితర ఆరోపణలున్న కేసు కొలంబియా కోర్టులో సాగుతోంది.

బైడెన్ విజయాన్ని మార్చడానికి ప్రయత్నించారన్న అభియోగంపై జార్జియాలో విచారణ కొనసాగుతోంది. పదవి నుంచి దిగిపోతూ రహస్య పత్రాలు వెంటతీసుకెళ్లడం తదితర నేరాభియోగాలు ఫ్లారిడాలో విచారిస్తున్నారు. వీటికి అనుగుణంగా రెండు అభిశంసన కేసులు నమోదయ్యాయి. వీటిల్లో ఒక అభిశంసనపై కింది కోర్టు తీర్పిచ్చినా అమెరికా సుప్రీంకోర్టు దాన్ని కొట్టేసింది. ఆ అధికారం అమెరికన్ కాంగ్రెస్కే ఉంటుందని తేల్చింది. లైంగిక నేరాలకు సంబంధించి మహిళలు చేసిన ఆరోపణలు వీగిపోయాయి. 2006నాటి తన రాసలీలల సంగతి బయటపెట్టొద్దని అభ్యర్థిస్తూ న్యాయవాది ద్వారా స్టార్మీకి పంపిన 1,30,000డాలర్ల డబ్బే ఇప్పుడు ట్రంప్ను నిండా ముంచింది. ఈ కేసులో వచ్చిన మొత్తం 34 అభియోగాలూ రుజువయ్యాయని న్యాయస్థానం తేల్చింది. ట్రంప్ గద్దెనెక్కకుండా నిరోధించేది ప్రజా తీర్పేనని అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించినా ఆ విషయంలో డెమాక్రాటిక్ పార్టీకి పెద్దగా ఆశలున్నట్టు కనబడదు. తటస్థులైన ఓటర్లలో ఒకటి రెండు శాతంమంది తాజా తీర్పు వెలువడ్డాక ట్రంప్కు వోటేయాలన్న తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్టు చెప్పినా అదేమంత ఉపయోగపడేలా కనబడటం లేదు. తొక్కేయాలని చూస్తున్నకొద్దీ ఆయన మరింత బలశాలిగా మారుతున్నాడంటూ రిపబ్లికన్ వ్యూహకర్త స్కాట్ రీడ్ చేసిన వ్యాఖ్య అవాస్తవం కాదు. గత ఆరు వారాలుగా ట్రంప్ రేటింగ్ పెరగటం, ఆయనకొచ్చే విరాళాల వెల్లువ ఇందుకు తార్కాణం. అయిదారేళ్లుగా రిపబ్లికన్ పార్టీ తన సామాజిక మాధ్యమాల ద్వారా, ఫాక్స్ న్యూస్ వంటి పార్టీ అనుకూల మీడియా ద్వారా సాగిస్తున్న ప్రచారం దీనికి కారణం. పార్టీ మొత్తం ట్రంప్ వెనక దృఢంగా నిలబడి ఆయన మాటలనూ, చేష్టలనూ సమర్థిస్తూ వచ్చింది.

తమ నాయకుడిది తప్పంటున్న డెమాక్రాటిక్ నేతలే నేరగాళ్లంటూ ఊదరగొట్టింది. వీటి మాటెలావున్నా న్యాయస్థానం మహాపరాధిగా తేల్చిన వ్యక్తి దేశాధ్యక్షుడిగా వ్యవహరించటం సరైందేనా అన్న మీమాంస నడుస్తోంది. నాలుగు వందల ఏళ్లనాటి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి సందేహాలు ఎప్పుడూ రాలేదు. నేర నిరూపణ అయిన వ్యక్తి వందేళ్ల క్రితం జైలునుంచి పోటీచేసిన చరిత్రవున్నా మాజీ అధ్యక్షుడు మహాపరాధిగా తేలటం, ఆయనే మరోసారి బరిలో దిగటం కనీవినీ ఎరుగనిది. ఈ విషయంలో రాజ్యాంగంలో నిర్దిష్టమైన నిబంధనేదీ లేదు. ట్రంప్ ఈ నాలుగేళ్లలో మారిందేమీ లేదు. ఎన్నికల్లో గెలిచిన ప్రత్యర్థికి రాజ్యాంగబద్ధంగా అధికారాన్ని బదలాయించటానికి బదులు అనుచరులను రెచ్చగొట్టి అవరోధాలు సృష్టించాలని చూసిన ట్రంప్కు ఇప్పటికీ వ్యవస్థలంటే గౌరవం లేదు. తిరిగి నెగ్గితే ఆయన చేయబోయే పనుల్లో వలసలను కట్టడి చేయటం మొదలుకొని అంతర్జాతీయ సాయానికి కత్తెరేయటం వరకూ చాలావున్నాయి. ప్రభుత్వ సిబ్బంది సర్వీసు భద్రతను తొలగించే ప్రయత్నం కూడా చేస్తానని ఇప్పటికే చెప్పారు. గెలిచి అందలమెక్కితే ట్రంప్పై కేసులు వ్యక్తిగతంగా ఆయనకు మాత్రమే కాదు... అమెరికాకు సైతం సమస్యగా మారడం ఖాయం.

# హైకోర్టులోను తప్పని భంగపాటు

- ఈ నెల 5వ తేదీన యదావిదిగా కొనసాగనున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ అవిశ్వాసం
- అవిశ్వాసం ఆపాలని ముగ్గురు కార్పోరేటర్లు వేసిన రిట్ పిటీషన్ ను డిస్పోజ్ చేసిన హైకోర్టు
- ధర్మమే గెలిచిందంటున్న మేయర్ జక్క వర్గం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పీఠంను ఎలాగైనా దక్కించుకోవాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ఆశలు అడిఆశలే అయ్యాయి. మేయర్ జక్క వెంకట్ రెడ్డిని దించాలని కంకణం కట్టుకున్న ఓ నాయకుడి ఎత్తులు హైకోర్టులోను చిత్తు అయ్యాయి. ఇప్పటికే మేయర్ ను, అతనికి మద్దతుగా ఉన్న కార్పోరేటర్ల ను కిడ్నప్ చేసేందుకు యత్నించి భంగపడటంతో పాటు కిడ్నప్ కేసుల పాలైన సంగతి విదితమే. అయితే కాంగ్రెస్ వర్గంలో ఉన్న ఓ ఇద్దరు కార్పొరేటర్లు కూడా మేయర్ కు అండగా నిలిచారు. ధీంతో కాంగ్రెస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగిలినట్లు ఐనది. ఈ క్రమంలోనే చివరి అస్త్రంగా ఓ ముగ్గురు కార్పొరేటర్లను పావుగా వాడి హైకోర్టు లో కేసు వేపించారు. కానీ కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానంలోను గురువారం చుక్కెదురయ్యింది. వివరాల్లోకి వెళితే... మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణంపై విచారణ నిర్వహించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ జూన్ 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించాల ని ఆదేశాలు జారీ చేశారు. అయితే కలెక్టర్ వద్ద తమ పిర్యాదు పెండింగ్ లో ఉందని, ఈ నెల 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించవద్దని స్టే ఇవ్వాలని కోరుతూ కెతావత్ సుభాష్, తూంకుంట్ల ప్రసన్నలక్ష్మి, బైటింటి శారధా ఈశ్వర్ రెడ్డి అనే ముగ్గురు కార్పొరేటర్లు హై కోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్ పై విచారణ నిర్వహించి ఇరువురి వాదనలు విన్న తర్వాత హైకోర్టు ఆ ముగ్గురు కార్పొరేటర్లు వేసిన రిట్ పిటీషన్ ను డిస్పోజ్ చేసింది. అవిశ్వాసం పై కలెక్టర్ జారీ చేసిన ఆర్డర్ పై కోర్టు జోక్యం చేసుకోదని స్పష్టం చేసింది. అయితే కలెక్టర్ వద్ద ఉన్న పిర్యాదుపై కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొంటూ కార్పోరేటర్లు వేసిన రిట్ పిటీషన్ ను రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం డిస్పోజ్ చేసింది. దీంతో పీర్జాదిగూడలో ఈ నెల 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన అవిశ్వాసం యదావిది గా కొనసాగనుంది. వరుస షాక్ లతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల పరువు రోడ్డున పడ్డట్లు అయ్యింది.



### ధర్మమే గెలిచింది

**ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్.**

న్యాయస్థానంలో ధర్మం గెలిచింది, అధర్మం ఓడింది. అనైతిక మార్గాలలో మేయర్ సీటు దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల కుట్రలకు కోర్టు బ్రేక్ వేసింది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ బుద్ధి మార్చుకుంటే మంచిది. లేదంటే ప్రజలు చీ కొడతారు. ప్రజలు, కార్పొరేటర్లు అభివృద్ధి వైపు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు పదవీకాంక్షతో వెంపర్లాడుటున్నారు.



### కాంగ్రెస్ ది దిగజారుడుతనం

**నిర్మల, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్.**

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మంచితనం ముందు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనం ఓడింది. సుధీర్ రెడ్డి, అమర్ సింగ్ వంటి నాయకులు వారి స్వార్ధ రాజకీయాల కోసం పీర్జాదిగూడ పాలక వర్గంలో చిచ్చు పెట్టారు. కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలు గమని స్తున్నారు. భవిష్యత్తు లో తగిన గుణపాఠం చెబుతారు.



### సబ్బండ వర్గాల నాయకుడు జక్క

**జావీద్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ, 14వ వార్డు అధ్యక్షుడు.**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సబ్బండ వర్గాల నాయకుడు. కాంగ్రెస్ నాయకులు నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారు. కానీ వాళ్లకు న్యాయస్థానం లో తగిన శాస్తి జరిగింది. సుదీర్ రెడ్డి కర్ర పెత్తనం పీర్జాదిగూడలో చెల్లదు.



## స్పార్క్ గేమింగ్ జోన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ పరిధిలోని నేతానగర్లో గల హై టెన్షన్ రోడ్ లో నూతంగా ఏర్పాటు చేసిన స్పార్క్ గేమింగ్ జోన్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. తేలికపాటి నుండి మితమైన మాంద్యం, ఒత్తిడి లేదా ఆందోళనతో బాధపడుతున్న యువకులకు సహాయం చేయడానికి ఈ గేమ్స్ ఉపయోగపడుతాయి అని ఆయన అన్నారు. స్పార్క్ గేమింగ్ జోన్ నీ ఏర్పాటు చేసిన సందీపకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, గంధం నాగేశ్వర్ రావు, ఆకుల మహేందర్, ఇంద్రయ్య, బంక వెంకటేష్, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి, కోకొండ జగన్, నరేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎస్ఐటీ విద్యార్థులకు మెడల్స్



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ఎస్ఐటీ కళాశాల విద్యార్థులు క్వాన్ కీడో పోటీల్లో సత్తాచాటారు. రాజస్థాన్ లోని జేజేటి యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్వాన్కీడో పోటీల్లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థి వంశీమోహన్ రెడ్డి సిల్వర్ మెడల్ సాధించగా, గౌతమ్ రెడ్డి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జంగారెడ్డి, పీడీ మోహన్ రావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి సత్కరించారు.

## మజీద్ పూర్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న శామీర్ పేట్ పోలీసులు



**జయభేరి, జయభేరి, మే 31:**

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయిన సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం మజీద్ పూర్ గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. రాజీవ్ రహదారి పక్కన గల ప్రజయ్ హోమ్ మెయిన్ గేటు పక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారు 50 సంవత్సరాల వయసు, నీలం రంగు షర్ట్, బూడిద రంగు ప్యాంటు ఎత్తు 5అడుగులు వరకు ఉంటాడని పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి ఆనవాళ్లు తెలిసిన వారు 9490617142, 9490617231, 8712663264 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

## 4 టాస్క్ ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం లో గల విత్తన డీలర్ల షాపుల ను వ్యవసాయ,పోలీస్ శాఖల అధికారులు సంయుక్తముగా 4 టాస్క్ ఫోర్స్ బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ప్రతీ విత్తన డీలర్లు విత్తనాలు ఎక్కడి నుండి తెప్పించారు వాటి యొక్క ఇన్వాయిస్, ఎవరికి అమ్మారు. వాటి యొక్క బిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. ఈ క్రమంలో విత్తనాలు కొనుగోలు చేసిన కొంతమంది రైతులతో ఫొన్లో మాట్లాడి వారు ఏ విత్తనాలు కొనుగోలు చేసారు, ఏ ధరకు కొనుగోలు చేసారో అడిగి తెలుసుకున్నారు. విత్తన డీలర్లు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్తి విత్తన ప్యాకెట్ MRP ధర 864/కన్నా ఎవరైనా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే వారి లైసెన్సులను రద్దు చేస్తామని, పత్తి విత్తన క్రుత్రిమ కొరత కు కారణమైన డీలర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు వారీ సేల్స్ రిజిస్టర్ లను ఉంచాలని, పత్తి విత్తన ప్యాకెట్ MRP ధర తెలియచేయు ఫ్లెక్సీలను తమ షాపుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ శాఖ, దేవరకొండ ADA R. శ్రీలక్ష్మి, డివిజన్ లో వ్యవసాయ అధికారులు K. రవి కుమార్, R.పాండు, K. లక్పతి, K. నాగేశ్వర రావు, S. వెంకన్న, P. శ్రావణి కుమారి దేవరకొండ S.I లు సైదులు, శోభన్ బాబు వెంకటయ్య ASI, ప్రభాకర్ దేవరకొండ AEO లు మల్లేష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి అడ్వైజర్ శ్రీనివాసుని సన్మానించిన ఆడెపు సురేష్

**జయభేరి, దేవరకొండ:**

ఎల్ఐసి బ్రాంచ్ నందు అత్యున్నతమైన సేవలు అందించి, ఉన్నత అధికారుల మన్ననలు పొంది నల్గొండ 2 బ్రాంచ్ కి పదోన్నతిపై బదిలీ అవుతున్న ఎల్ఐసి అడ్వైజర్ శ్రీనివాస్ కు దేవరకొండ అడ్వైజర్ ఆడెపు సురేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనను సికింద్రాబాద్ డివిజన్లో నెంబర్ వన్ స్థానానికి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు మంచి రోజులు

**జయభేరి, హైదరాబాద్, మే 31:**

రాష్ట్రంలో ని రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా తీర్చిదిద్దాలని ప్రభు త్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చాలావరకు అద్దె ఆఫీసుల్లోనే కొనసాగుతున్నాయి. చా లా ఏళ్లుగా ఇరుకు ఆఫీసుల్లో పనిచేయలేక అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే వాటి స్థానం లో కార్పొరేట్ కార్యాలయాలను తలదన్నే రీతిలో అధునాతన భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు వచ్చే వారు కూర్చోవడానికి కొన్నిచోట్ల కుర్చీలు లేకపోవడం తో చెట్ల కింద బయట వారు సర్దుకుపోతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వర కు కార్యాలయాల్లో వారు నిలబడాల్సిన ప రిస్థితి నెలకొంది. రానున్న రోజుల్లో అ లాం టి పరిస్థితి రాకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ ఆఫీసులను తలదన్నేలా తీర్చిదిద్దాలని సిఎం ఆదేశించారు.రాష్ట్రంలో మొత్తం 141 సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాలుండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనాల్లో నడుస్తుండగా ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకున్న ఆదిలాబాద్‌లో ని బోథ్,' మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సబ్ రి జిస్ట్రార్ ఆఫీసులను ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభించాలనిప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52 చోట్ల కార్యాలయాలకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు సిద్ధంగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడా స్థలాలను అన్వేషించాలని, పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే అక్కడే నూతన భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని ఆయన నిర్ణయించారు.అక్కడికి వచ్చే క్రయ, విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే, ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్, తాగునీటి సదుపాయం, కేఫ్‌టేరియా లాంటి అన్ని సదుపాయాలుండాలని సిఎం అధికారులకు సూచించారు. అవన్నీ ఉండేలా ఈ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు విలేకరుల సమావేశం

**జయభేరి, నల్గొండ జిల్లా :**




దేవరకొండ లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ విలేకరు సమావేశం నిర్వహించినారు. విలేకరుల సమావేశంలో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ది సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు విజయవంతం చేయాలి. జూన్ 1, జూన్ 2, జూన్ 3 తేదీల్లో మూడు రోజులపాటు బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా వేడుకలు. జూన్ ఒకటవ తేదీ నాడు గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వద్దగల అమర జ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ, పాల్గొన్నానున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పిస్తారు. జూన్ రెండవ తేదీన..తెలంగాణ ఆవిర్భావమై దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో...దశాబ్ది ముగింపు వేడుకల సభ ను హైదరాబాద్ లోని పార్టీ కేంద్రకార్యాలయం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం, హైదరాబాద్ లో పలు దవాఖానాల్లో, అనాథ శరణాలయాల్లో, పార్టీ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. నియోజకవర్గ కేంద్రాలలో పలు దవాఖానాల్లో, అనాథ శరణాలయాల్లో, పార్టీ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు. 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు, ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానల్లో అనాథాశరణాలయాల్లోస్వీట్లు పండ్లు పంపిణీ. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే విరమించుకోకపోతే తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు. ప్రభుత్వం ఇప్పటికైనా తన మూర్ఖపు వైఖరి మానుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు నీల రవికుమార్, బోయపల్లి శ్రీనివాస్, వేముల రాజు, గాజుల రాజేష్, తులసి రామ్ నాయక్, పొట్ట మధు, నాగరాజు, ఆంజనేయులు అభి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్టీసీ డిఎం రాజీవ్ ప్రేమ్ కుమార్ కి ఘనంగా సన్మానం

**జయభేరి, దేవరకొండ :**



ఆర్టీసీ డిపోలో డిఎంగా విధులు నిర్వహించిన రాజీవ్ ప్రేమ్ కుమార్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఇప్పుడు నుండి పదవి విరమణ పొందుతున్ డియం, ఆర్. రాజీవ్ ప్రేమ్ కుమార్ప్రసన్న కుమారి, ఏడీసీగా విధులు నిర్వహిస్తున్న కే వెంకటేశ్వర్లు వెంకటమ్మ, డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనయ్య రాధ లను అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ రాజీవ్ ప్రేమ్ కుమార్ గత 32 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ఆర్టీసీలో వివిధ హోదాలలో పనిచేసి, ఉన్నత అధికారుల మన్ననలు పొంది, ఆర్టీసీ ఎండి సజ్జనర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ డిఎంగా అవార్డు పొంది అద్భుతమైన సేవలందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని గజమాలతో, శాలువలతో సత్కరించి ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో వీడ్కోలు పలికారు. వారి శేషజీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిఎం రాజీవ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. పదవీ విరమణ ప్రతి ఉద్యోగునికి తప్పనిసరని, తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని అన్నారు.



అనంతరం తోటి ఉద్యోగులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ బి.పాల్, ఆర్ఆర్ రావు,రాములు నాయక్, ఆర్ఎస్ రావు, రాజేందర్, యాదయ్య, Md ఉస్మాన్ ఉప్పల శ్రీనివాస్ (చంటి), సమద్, కోటియా నాయక్, పాండురంగా చారి రామ్ కోటి, డిపో సిబ్బంది, డ్రైవర్లు,కండక్టర్లు ప్రైవేటు బస్సుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇది ఒక అద్భుతమైన అవకాశం

IIITH యొక్క సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ (SERC), IEEE ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ యొక్క 21వ సమావేశం సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ (ICSA) అనే విషయం పై నిర్వహించనుంది

**జయభేరి, హైదరాబాద్, మే 31:**

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (IIITH) లోని సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ (SERC) IEEE ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ (ICSA) 2024 యొక్క 21వ ఎడిషన్‌ను నిర్వహించనుంది. సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్‌లో, కాంపోనెంట్ బేస్డ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో ఆసక్తి ఉన్న అభ్యాసకులు మరియు పరిశోధకుల కోసం సాఫ్ట్‌వేర్ నాణ్యత అంశాలు, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్‌ల రూపకల్పనకు ఇవి ఎలా సంబంధం కలిగి ఉంటాయి. పెక్కు అంశాలకు ICSA ప్రధానమైన వేదిక, SERC, IIITH నుండి డాక్టర్ Y. రఘు రెడ్డి, USAలోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ నెనాద్ మెద్విడోవిక్ ICSA 2024 యొక్క జనరల్ చైర్‌లుగా ఉన్నారు. స్వీడన్‌లోని మాల్మో విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రోమినా స్పాలాజ్జీ, జర్మనీలోని ABB కార్పొరేట్ రీసెర్చ్‌లోని డాక్టర్ హెయికో కోజియోలెక్ కాన్ఫరెన్స్‌కు ప్రోగ్రామ్ కోచైర్‌లు. డాక్టర్ కార్తీక్ వైద్యనాథన్, డాక్టర్ రామన్ సక్సేనా (SERC) స్థానిక సంస్థ అధ్యక్షులు. ఈ కాన్ఫరెన్స్ 2024 జూన్ 4 నుండి 8 వరకు IIIT హైదరాబాద్ క్యాంపస్‌లో జరగనుంది. ICSA 16 ఏళ్ల తర్వాత భారత్‌కు తిరిగి వస్తోంది.

ఇటలీలోని గ్రాన్ సాస్సో సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లోని ప్రొఫెసర్ పావోలా ఇన్వెరార్డి, డా. ఇపెక్ ఓజ్‌కోయా, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్, కార్నెగీ మెల్లన్ యూనివర్శిటీ, USA, భారత్ రైజాదా, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, వెల్స్ ఫార్గో, ఇండియా ఈ కాన్ఫరెన్స్‌కు ముఖ్య వక్తలు.

అనేక వర్క్‌షాప్‌లు, ట్యుటోరియల్ సెషన్‌లు, ఇండస్ట్రీ కేస్ స్టడీ ప్రెజెంటేషన్‌లు, ప్యానెల్ సెషన్‌లు, ఎడ్జ్ సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ మరియు మెషిన్ లెర్నింగ్ మధ్య ఇంటర్‌ప్లే, జెనరేటివ్ AI, సస్టైనబుల్ ఆర్కిటెక్చర్, క్వాలిటీ ఆఫ్ సర్వీస్, మైక్రోసర్వీసెస్, మోడలింగ్ వంటి వివిధ అంశాలపై సాంకేతిక పరిశోధన ప్రదర్శనలు, అనుకరణ, అనుగుణ్యత తనిఖీ, అనుభావిక విశ్లేషణ మొదలైనవి ఉంటాయి.

పరిశోధకులకు, అభ్యాసకులకు తమ జ్ఞానం, అనుభవాలను పంచుకోవడానికి, తోటివారితో నెట్‌వర్క్‌ని పంచుకోవడానికి, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ రంగాన్ని అభివృద్ధి చేయడంలో సహకరించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం" అని డాక్టర్ వై. రఘు రెడ్డి పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150+ మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## టెన్త్ ఎగ్జామ్స్ కు అంతా రెడీ



**జయభేరి, హైదరాబాద్, మే 31:**

తెలంగాణలో జూన్ 3 నుంచి ప్రారంభంకానున్న పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు మే 27న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 51,237 మంది హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 31,625 మంది బాలురు ఉండగా.. 19,612 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్షల కోసం రాష్ట్రావ్యాప్తంగా 170కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపామని, వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కృష్ణారావు తెలిపారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 3 నుంచి 13 వరకు పదోతరగతి అడ్వాన్స్‌డ్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. సైన్స్ పరీక్షలు ఉదయం 9.30నుంచి 11గంటల వరకు, ప్రథమ భాషలో కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు నిర్వహిస్తారు. ఇక మిగిలిన అన్ని పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నారు. ప్రారంభానికి రెండు రోజుల ముందు వరకు రూ.50 ఆలస్య రుసుం చెల్లించి దరఖాస్తులు సమర్పించవచ్చు. సప్లిమెంటరీ పరీక్షకు సంబంధించి ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు దరఖాస్తు చేసుకునే వారు రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 ఫీజుగా చెల్లించాలి.

**పరీక్షల షెడ్యూలు ఇలా..**

జూన్3న: తెలుగు, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు1, కాంపోజిట్ కోర్సు2
జూన్ 5న: సెకండ్ లాంగ్వేజ్
జూన్ 6న: ఇంగ్లిష్
జూన్ 7న: మ్యాథమెటిక్స్
జూన్ 8న: భౌతికశాస్త్రం (ఫిజికల్ సైన్స్)
జూన్ 10న: జీవశాస్త్రం (బయాలజీ)
జూన్ 11న: సాంఘికశాస్త్రం (సోషల్ స్టడీస్)
జూన్ 12న: ఓఎస్ఎస్‌సీ (ఓరియంటెల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్) ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్1,
జూన్ 13న: ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్2

ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు మొత్తం 5,05,813 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష రాసినవారిలో 4,91,862 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో మొత్తం 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణులు కాగా, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో 99.09 శాతంతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, 98.65 శాతం ఉత్తీర్ణతతో సిద్ధిపేట జిల్లా రెండోస్థానంలో, 98.27 శాతం ఉత్తీర్ణతతో సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇక 65.10 ఉత్తీర్ణతతో వికారాబాద్ జిల్లా అట్టడుగు స్థానంలో నిలిచింది. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలి

**భారతదేశంలో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్యను రెట్టింపు చేయడమే మా లక్ష్యం: డాక్టర్ ఎస్ గ్లోరీ స్వరూప, DG ni-msme, కేంద్ర ప్రభుత్వం**

**FLO నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ MSME (ni-msme)లో 'విజయానికి నావిగేట్ చేయడం: MSME మార్గం' అనే సెషన్‌ను నిర్వహించింది.**

**MSMEల పురోగతిని ప్రోత్సహించడానికి ఎఫ్ఎల్ఓ నేషనల్‌తో ni-msme, భారత ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని నమోదు చేయనుంది : ప్రియా గజ్దర్, చైర్‌పర్సన్, FLO హైదరాబాద్**

**FLO, MSME పథకాల డిజిటల్ రెడీ రికనర్‌ను (డిజిటల్ సమగ్ర సమాచారాన్ని) ఆవిష్కరించింది**




**జయభేరి, హైదరాబాద్, మే 31:**

FICCI లేడీస్ ఆర్గనైజేషన్ (FLO) శుక్రవారం నగరంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ MSME (nimsme) యూసుఫ్‌గూడలో 'నావిగేటింగ్ టు సక్సెస్: ది MSME వే' పేరుతో MSMEకేంద్రీకృత కార్యక్రమాన్ని నిర్వహించింది. అనేక మంది FLO సభ్యులు, మహిళల యాజమాన్యంలోని వ్యాపార యజమానులు దీనికి హాజరయ్యారు. 2016 డేటా ప్రకారం 60 మిలియన్ల MSMEలలో 8 మిలియన్ల మంది మహిళలు మహిళల నేతృత్వంలోని వారేనని డాక్టర్ ఎస్ గ్లోరీ స్వరూప, DG nimsme అన్నారు.

కినారా క్యాపిటల్ యొక్క MSME ఇన్సైట్స్ రిపోర్ట్ 2024 ప్రకారం, పురుషుల యాజమాన్యంతో పోలిస్తే మహిళల యాజమాన్యంలోని MSMEలు 11 శాతం ఎక్కువ మహిళా ఉద్యోగులను నియమించుకున్నాయి. వనరుల వినియోగం, ఆదాయ వృద్ధి, వ్యాపార రుణాల చెల్లింపులో పురుషుల కంటే మహిళా MSMEలు మెరుగ్గా ఉన్నాయని అధ్యయనం హైలైట్ చేసింది. మహిళా వ్యాపార యజమానులకు పూర్తి విజయం సాధించడానికి సమాన అవకాశాలు ఇచ్చినట్లయితే ఆర్థిక వృద్ధి యొక్క సామాజిక ప్రయోజనాలు గరిష్టంగా పెరుగుతాయని ఇది రుజువు చేస్తుంది.

2025 నాటికి ఎక్కువ మంది మహిళలను వర్క్‌ఫోర్స్‌లోకి తీసుకురావడం ద్వారా భారతదేశం తన జిడిపిని 0.7 ట్రిలియన్ డాలర్లకు పెంచుతుందని మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ అంచనా వేసింది. శ్రామికశక్తిలోకి మహిళలు 50 శాతం పొందడం ద్వారా భారతదేశం వార్షిక జిడిపి వృద్ధిని 1.5 శాతం పెంచుతుందని ప్రపంచ బ్యాంకు కూడా నివేదించింది.

FLO చైర్‌పర్సన్ శ్రీమతి ప్రియా గజ్దర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో FICCI FLO, MSMEల పురోగతిని ప్రోత్సహించడానికి వ్యాపార అనుకూల వాతావరణాన్ని అందించే మార్గదర్శక సంస్థ nimsmeతో నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంటోందని అన్నారు. జూన్ 24, 2024న నగరంలో నిర్వహించబడిన MSME కాన్క్లేవ్ సందర్భంగా ఈ అవగాహనా ఒప్పందంపై సంతకం చేయబడుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో, మహిళల నేతృత్వంలోని SMEలలో గణనీయమైన 75% పెరుగుదలను మేము చూశాము, ఇది 4.9 లక్షల యూనిట్ల నుండి 8.59 లక్షల యూనిట్లకు పెరిగింది. ఈ వృద్ధి మహిళా పారిశ్రామికవేత్తల యొక్క స్థితిస్థాపకత మరియు సంకల్పాన్ని నొక్కి చెబుతుంది.




2030 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నందున, ఇది మనం అత్యవసరంగా తగ్గించుకోవాల్సిన అంతరమని ప్రియా అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత ఆర్థిక, వ్యవస్థాపక స్వేచ్ఛను అందించడానికి సరైన జ్ఞానం, సాధనాలతో వారికి మద్దతు ఇవ్వడానికి FLO నిశ్చయించుకున్నట్లు ప్రియా తెలిపారు. కాబట్టి ఈ సంవత్సరం, MSME మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం అందించే సుదూర పథకాలు, రాయితీల ప్రయోజనాలను పొందేందుకు, వ్యాపారం, సమాజంలోని అన్ని స్థాయిలలోని మరింత మంది మహిళలను MSME ఫోల్డ్‌లోకి తీసుకురావడంపై FLO దృష్టి సారించింది.

FLO హైదరాబాద్ డిజిటల్ రెడీ రికనర్‌ను ప్రారంభించింది మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించిన MSME పథకాల సమగ్ర సంకలనం. భారతదేశంలోని 24 ప్రాంతీయ అధ్యాయాలలో FLO యొక్క 12000 మంది సభ్యులు రెడీ రికనర్‌ని యాక్సెస్ చేయవచ్చు, ఇది నిరంతర ఔచిత్యం, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి త్రైమాసికానికి నవీకరించబడుతుంది, ప్రియా తెలిపారు. సభ్యులు, సభ్యులు కాని వారి కోసం Udyam నమోదు డ్రైవ్‌పై దృష్టి పెట్టడానికి FLO హైదరాబాద్ చాప్టర్‌లో MSME హెల్ప్ డెస్క్‌ను కూడా ప్రారంభించామని ఆమె చెప్పారు. nimsme సీనియర్ సిబ్బంది వివిధ పథకాలు, లోన్ ఫార్మాలిటీలు, ఉదయమ్ నమోదు ప్రక్రియ గురించి హాజరైన వారికి పరిచయం చేశారు. అనేక మంది సభ్యులు Udyam రిజిస్ట్రేషన్, MSME యొక్క రిజిస్ట్రేషన్ చేసారు.

# డిఫాల్ట్ మిల్లర్లకే పెద్దపీట

**జయభేరి, హైదరాబాద్, మే 31:**



రాష్ట్రంలో మిల్లర్లకు ప్రతి సీజన్‌లో ప్రభుత్వం సిఎంఆర్ కింద ఇచ్చే ధాన్యాన్ని తిరిగి ఇవ్వకుండా రూ.వేల కోట్లు ఎగవేసే దందాలో మిల్లర్ల అసోసియేషన్ పెద్దల ముసుగులోని గద్దలే ప్రధాన పాత్ర వహిస్తున్నారని తెలుస్తోంది. ఎప్పటి మాదిరినే ఈ సీజన్‌లో ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన 35లక్షల టన్నుల ధాన్యం మొత్తం పక్కదారి పట్టడానికి మిల్లర్ల ముసుగులోని ఒక డాన్ కీలక పాత్ర పోషించినట్లు ఆ వర్గాల ద్వారా తెలిసింది. దాదాపు రూ. 7 వేల కోట్ల విలువ చేసే 33 లక్షల టన్నుల ప్రభుత్వ ధాన్యం మాయం కావడానికి డాన్ తెర వెనుక ఆశీస్సులే కారణమని తెలుస్తున్నది. హైదరాబాద్ కేంద్రంగా ఈ డాన్ జిల్లాల వారీగా అక్రమ మిల్లర్ల దగ్గర నుంచి కోట్లు వసూలు చేసి అధికారులకు, నేతల కు లక్షలు ఎర వేసి ప్రభుత్వానికి ప్రతి ఏటా సిఎంఆర్ ధాన్యాన్ని మా యం చేసే తతంగాన్ని వి జయవంతంగా నడిపిస్తున్నారు. ప్రభుత్వ ధాన్యంతో వేల కోట్ల వ్యాపారం చేసి వందల కోట్లు ఆర్జించే అక్రమ మిల్లర్లు జిల్లా స్థాయిలో అ ధికారులకు కార్లు, బంగారం, వజ్రాలు ఎర వేయడంతో వారు కఠిన చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాల స్థా యిలో సిఎంఆర్ ధాన్యం ఎగవేత ప్రతియేటా షరా మామూలుగా మారి ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వచ్చినా రాష్ట్ర పౌర సరఫరాల శా ఖ కూడా కొరడా ఝుళిపించకపోవడంతో ధాన్యం ఎగవేత అడ్డూఅదుపూ లేకుండా సాగుతోంది. రాష్ట్ర స్థాయిలోని అధికారులను, కీలక రాజకీయ నేతలను కూడా మిల్లర్ల ముసుగులోని డాన్ ప్రభావితం చేస్తున్నారు. ఇదంతా తెలియక ప్రభుత్వం నెత్తీనోరూ బాదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారంలో ఎవరు ఉన్నా వారిని బుట్టలో వేసుకొని సిఎంఆర్ ఎగవేతను విజయవంతంగా నడిపించడంలో ఆ డాన్ కృతకృత్యులవుతున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు. ఈ దళారీ గద్ద అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను, నేతలను డబ్బు సంచులతో ప్రభావితం చేసి మిల్లర్లు డిఫాల్ట్‌గా మారే పరిస్థితిని కల్పిస్తున్నారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్లు, డిఎస్ఒ లు, కొందరు నేతలు ఈ విషపు దందాలో తెలియకుండానే పాత్రధారులు అవుతున్నారు. రాష్ట్ర స్థాయిలో పౌర సరఫరాల శాఖ కార్యాలయాన్ని భ్రష్టు పట్టడానికి ఈ పెద్ద గద్దనే ప్రధాన కారణమని చెబుతున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో 35 లక్షల టన్నుల ధాన్యానికి రెండు లక్షల టన్నుల ధాన్యమే రికవరీ కావడం దాదాపు 7 వేల కోట్ల ధాన్యాన్ని మిల్లర్లు పక్క దారి పట్టించడానికి కూడా ఈ గద్దనే కారణమని చెబుతున్నారు. రాష్ట్రంలో అధికార, విపక్షాల మధ్య బియ్యం వార్ జరుగుతున్న నేపథ్యంలో అసలు ఈ దందా వెనక సూత్రధారులు, పాత్రధారులను ప్రభుత్వం వదిలి వేస్తున్నది. నల్లగొండ జిల్లా సూర్యాపేట మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య ఒకరే ఈ సీజన్‌లో రూ. 100 కోట్ల ధాన్యాన్ని మాయం చేశారుకానీ ఇదే అధ్యక్షుడు గతంలో వివిధ పేర్ల మీద రూ. 236 కోట్ల దాకా ధాన్యం ప్రభుత్వానికి తిరిగి అప్పగించే విషయంలో డిఫాల్ట్ అయ్యారు. అయినా ఇతనికే పదేపదే సిఎంఆర్ ధాన్యం అప్పగింత వెనక జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా జరిగిన డబ్బు సంచుల బాగోతమే కీలక పాత్ర కనిపిస్తున్నది. సూర్యాపేట జిల్లాలో కోదాడకు చెందిన ఓ అక్రమ మిల్లర్ రూ. 35 లక్షల విలువ చేసే ఇన్నోవాను జిల్లా స్థాయి అధికారికి గిఫ్ట్‌గా ఇచ్చారంటే ఈ దందాలో ముడుపుల పాత్ర ఎలా ఉందో తెలియజెప్పుతున్నది. ఈ సీజన్‌లో కొత్త ప్రభుత్వం టెండర్ల విషయంలో విఫలం కావడానికి రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల ఉదాసీనత, బియ్యం మాఫియా తెర వెనక పాత్ర కీలకంగా ఉంది. ఈ సీజన్‌లో 33 లక్షల టన్నుల సిఎంఆర్ ధాన్యాన్ని ఎగ్గొట్టిన మిల్లర్ల వివరాలు బయటకు రావడం లేదు. దాదాపు ఏడు వేల కోట్ల విలువచేసే ధాన్యం వివిధ జిల్లాల్లో పక్కదారి పట్టింది. మిల్లర్లు అక్రమంగా సిఎంఆర్ కేటాయింపులు పొంది ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండా కొందరు, చేసి కొందరు మార్కెట్‌లో అమ్మి సొమ్ము చేసుకొని ప్రభు త్వానికి పంగనామాలు పెట్టారు. ఈ సీజన్‌లో సిఎంఆర్ కేటాయింపుల ఆధారంగా వివరాలు తీసుకొని జిల్లాలవారీగా ప్రభుత్వానికి ధాన్యం అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటే మొత్తం సూత్రధారులు బయటికి వచ్చే అవకాశం ఉంది.

పక్కదారి పట్టడం ఇప్పటి విషయం కాదు. ఇది గడచిన కొన్నేళ్ళుగా కొనసాగుతూనే ఉన్నది. ధాన్యం అప్పగించని మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల విషయంలో మిల్లర్ల అసోసియేషన్ పెద్దలే ఆమ్యామ్యాలతో ప్రభుత్వానికి పంగనామం పెట్టిస్తున్నారు. కనీసం ఐదు కోట్ల రూపాయల విలువ చేసే మిల్లు ఇంకా చెప్పాలంటే బాయిలర్ లేని మిల్లులకు కూడా రూ. 50 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కేటాయించడం మూలంగానే ప్రతి ఏడాది ధాన్యం గోల్ మాల్ జరుగుతున్నది. ప్రభుత్వం వేల కోట్లు నష్టపోతుంటే ఆ మేరకు అక్రమ మిల్లర్లు కోట్లకు పడగలెత్తుతున్నారు. వారికి హైదరాబాదు నుంచి ఆశీస్సులు అందిస్తున్న గద్దలు వంద రూపాయలు అక్రమ మిల్లర్ల నుంచి తీసుకుంటే పది రూపాయలు అధికారులకు, నేతలకు విదిలిస్తూ ధాన్యం కుంభకోణాన్ని 'యథా రాజా తథా ప్రజ'లా కొనసాగిస్తున్నారు. వేల కోట్ల రూపాయల ధాన్యాన్ని మిల్లర్లకు సిఎంఆర్ రూపంలో అప్పగించే విషయంలో పారదర్శకత లేదు. స్పష్టమైన విధానపర నిర్ణయం లేకపోవడంతోనే మిల్లర్ల అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. సిఎంఆర్ ధాన్యాన్ని కేటాయించడానికి స్పష్టమైన మార్గదర్శక సూత్రాలు రూపొందించాలి. ముఖ్యంగా మిల్లుల కెపాసిటిని క్షేత్రంలో నిర్ధారించాలి. అవసరమైతే ఆ మిల్లు కరంటు సామర్థ్యాన్ని తెలుసుకోవాలి. మిల్లర్ల క్రెడిబులిటీని కూడా జిల్లా స్థాయి అధికారులు నిర్ధారించుకోవాలి. ఆ తర్వాతే వారికి అర్హత, సామర్థ్యం ప్రకారం ధాన్యం అప్పగించాలి. కాని ఇక్కడ స్పష్టమైన పాలనాపరమైన విధాన నిర్ణయం లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని అసోసియేషన్ ముసుగులోని గద్దలు బియ్యం దందాను అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు.






# రంగస్థలం తరహాలో విలేజ్ సెట్

రామ్‌చరణ్ 'గేమ్‌చేంజర్' షూటింగ్‌లో ఓవైపు బిజీగా ఉంటే.. మరోవైపు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో చేయనున్న ఆయన తదుపరి సినిమాకు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. క్రీడా నేపథ్యంతో కూడిన గ్రామీణ కథతో తెరకెక్కనున్న ఈ పాన్ ఇండియా సినిమాకోసం హైదరాబాద్ నడిబొడ్డున ఒక విలేజ్ సెట్‌ను మేకర్స్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ నివాసానికి అతి చేరువలో ఈ భారీ సెట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సినిమా షూటింగ్ 75శాతం ఈ సెట్‌లోనే జరుగనున్నదట. ఈ సెట్ పూర్తికావడానికి కనీసం రెండు నెలలైనా పడుతుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. గతంలో రామ్‌చరణ్ 'రంగస్థలం' కోసం కూడా ఇలాగే ఓ విలేజ్ సెట్‌ని నిర్మించిన విషయం తెలిసిందే. ఆ సెట్ అప్పట్లో చర్చనీయాంశంగా నిలవడమేకాక, సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు బుచ్చిబాబు కూడా గురువు దారిలోనే పయనిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమాకోసం రామ్‌చరణ్ తన శరీరాకృతిని మార్చుకునే పనిలో ఉన్నారట. జాన్వీకపూర్ కథానాయికగా నటించనున్న ఈ సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ స్వరాలందించనున్న విషయం తెలిసిందే. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ ఈ భారీ బడ్జెట్ సినిమాను నిర్మిస్తున్నది.



# మహారాణిలా కనిపించాలి.. అదే నా డ్రీమ్ రోల్

'జయాపజయాల గురించి పెద్దగా ఆలోచించను. మనచేతిలో లేని విషయాల గురించి పట్టించుకోకపోవడమే బెటర్ అనుకుంటా' అని చెప్పింది కృతిశెట్టి. ఆమె శర్వానంద్ సరసన నటిస్తున్న తాజా చిత్రం 'మనమే'. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. జూన్ 7న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృతిశెట్టి మాట్లాడుతూ 'ఈ సినిమాలో నా పాత్ర పేరు సుభద్ర. తను ప్రతి విషయంలో క్రమశిక్షణతో ఉంటుంది. నేను ఇప్పటివరకు చలాకీగా, సున్నితమనస్కురాలైన అమ్మాయి పాత్రల్లోనే ఎక్కువగా నటించాను. కానీ అందుకు భిన్నంగా 'మనమే'లో నా పాత్ర కొత్త కోణంలో సాగుతుంది. ఈ కథలో హార్ట్‌టచింగ్ ఎమోషన్స్ ఉంటాయి. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే యూనివర్సల్ కాన్సెప్ట్ ఇది. తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండే అనుబంధం హృద్యంగా అనిపిస్తుంది' అని చెప్పింది. తన డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ "బాహుబలి' సినిమాలో అనుష్క తరహాలో ప్రిన్సెస్ పాత్రలు చేయడం చాలా ఇష్టం. అలాగే యాక్షన్, మార్షల్ ఆర్ట్స్ నేపథ్యం ఉన్న రోల్స్ చేయాలని ఉంది' అని తెలిపింది. ప్రస్తుతం తమిళ, మలయాళ భాషల్లో ఒక్కో సినిమా చేస్తున్నానని, ఫెయిల్యూర్స్ గురించి పెద్దగా ఆలోచించకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపైనే దృష్టిపెట్టానని కృతిశెట్టి పేర్కొంది.





# కలల సాకారం కోసం..

అజయ్‌ఘోష్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మ్యూజిక్‌షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలు. ఈ సినిమా జూన్ 14న విడుదల కానుంది. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మధ్యతరగతి తాలూకు కష్టాలు, ఆశలు, ఆకాంక్షలను ఆవిష్కరిస్తూ ట్రైలర్ ఆకట్టుకుంది. కలను నెరవేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదనే అంశాన్ని చర్చిస్తూ సందేశాత్మకంగా సాగింది. ఎమోషనల్ డ్రామాగా సాగే ఈ చిత్రం అన్ని వర్గాలను మెప్పిస్తుందని చిత్ర బృందం పేర్కొంది. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ, డి.జె.టిల్లు చిత్రాలను పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటైర్టెన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఈ చిత్రానికి కెమెరా: శ్రీనివాస్ బెజుగం, సంగీతం: పవన్.

# ఈ స్థాయిని ఊహించలేదు

నటి శార్వారీ ప్రస్తుతం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అందాల భామ 'బంటి ఔర్ బబ్లీ 2'తో హీరోయిన్‌గా అరంగేట్రం చేసింది. కేవలం ఒకే ఒక్క సినిమాతో దర్శక, నిర్మాతల దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు బాలీవుడ్‌కి చెందిన అతిపెద్ద ఫ్రాంఛైజీల్లో ఈ ముద్దుగుమ్మ భాగం అయ్యింది. ఆదిత్య చోప్రా ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందిస్తున్న స్పై యూనివర్స్‌లో శార్వారీ నటించనుంది. అలాగే, దినేష్ విజన్ దర్శకత్వంలో ఈ అందాలభామ నటించిన హారర్ కామెడీ చిత్రం 'ముంజ్యా' ఈనెల 7న విడుదల కానుంది. ఈ సినిమాల గురించి ఆమె మాట్లాడుతూ 'నటిని కావడం నా కల. అయితే.. ఈ స్థాయికి చేరుకుంటానని మాత్రం అనుకోలేదు. నిజానికి నా కష్టం సామాన్యమైనది కాదు. దినేష్ విజన్ హారర్ కామెడీ యూనివర్స్‌తో పాటు, ఆదిత్యచోప్రాగారి యష్ రాజ్ ఫిల్మ్స్ రూపొందిస్తున్న స్పై థ్రిల్లర్‌లో కూడా అవకాశం రావడం నిజంగా నా అదృష్టం. ఒక్క సినిమాతోనే సూపర్‌స్టార్స్‌తో నటించేంత గుర్తింపు రావడం బహుశా చాలా తక్కువ మందికి జరుగుతుందేమో' అంటూ ఆనందం వెలిబుచ్చింది. ఇదిలావుంటే నిఖిల్ అద్వానీ తెరకెక్కించబోతున్న 'వేద' సినిమాలోనూ కథానాయికగా శార్వారీనే ఎంపికచేయడం విశేషం.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com